



మాట్లాడుతున్న దినేష్ కులాచారి



ఉత్సవ కమిటీలు జాగ్రత్త!

- విగ్రహాల తరలింపు.. మండపాల ఏర్పాటులో ఏమరుపాటు వద్దు
- ఆందోళన కలిగిస్తున్న వరుస ప్రమాద ఘటనలు
- నిర్లక్ష్య దోరణితోనే అనర్థాలు
- విద్యుత్ కనెక్షన్ల విషయంలో అప్రమత్తత అవసరం
- మండప నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

బోధన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి వేడుకలకు ఉత్సవ కమిటీలు సిద్ధమవుతున్నాయి. బోధన్ డివిజన్‌లో గత సంవత్సరం సుమారు 1079 విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ యేడాది ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.వేడుకల్లో అజాగ్రత్తగా ఉంటే అడుగడుగునా ప్రమాదాలు పొంచి ఉంటాయి. మూడు రోజుల క్రితం హైదరాబాద్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో శోభాయాత్ర రథానికి తీగలు తగిలి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం హైదరాబాద్‌లోని పాతబస్తీ బండ్లగూడలో వినాయక విగ్రహం తరలిస్తుండగా విద్యుదాఘాతంతో ఇద్దరు మృతి చెందారు. కామారెడ్డి జిల్లాలోని పల్వంచ మండలం అరేపల్లి స్టేజీ వద్ద వినాయక విగ్రహం తీసుక వస్తుండగా విద్యుత్ తీగలు తగిలి యువకుడొకరు దుర్మరణం పాలయ్యాడు.

మిగతా 8వ పేజీలో...

ఉత్సవ కమిటీలు నిబంధనలను పాటించాలి..

: శ్రీనివాస్, బోధన్ ఏసీపీ



వినాయక మండలి సభ్యులు వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన ప్రక్రియలో పోలీసు శాఖ నిబంధనలను పాటించాలి. పోలీసు స్టేషన్‌లో ఉత్సవ కమిటీలు పూర్తి వివరాలతో నమోదు చేసుకోవాలి. నిర్వాహకులు, ప్రతినిధులు, ప్రధాన సభ్యుల వివరాలను పోలీసు స్టేషన్‌లో అందించాలి. ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరిపేందుకు అన్ని వర్గాల ప్రజలు శాంతి, సంయమనంతో వ్యవహరించి పోలీసు శాఖకు సహకరించాలి.

విద్యుత్ ప్రమాదాలు లేకుండా చూడాలి

- ప్రమాదకరంగా ఉన్న లైన్‌ల ఎత్తు పెంచాలి
- ఎన్‌పీడీసీఎల్ సర్కిల్ ఎస్ఈ రవీందర్

8

పోలీసు వ్యవస్థకు టాస్క్‌ఫోర్స్ విభాగం గుండెకాయ లాంటిది. ఇసుక, మొరం అక్రమ తవ్వకాలు, వ్యభిచారం, గంజాయి రవాణా, ఆల్ప్రాజోలం అమ్మకాలు ఇతర అసాంఘిక కార్యక్రమాలపై నిగ్గు పెట్టాల్సిన టాస్క్‌ఫోర్స్ విభాగం జిల్లాలో కొద్దిరోజులుగా అనేక ఆరోపణలు ఎదుర్కొంటుంది. ఇటీవల సీపీ సాయిచైతన్య టాస్క్‌ఫోర్స్ విభాగంలో పనిచేస్తున్న సీఐతో పాటు ఇద్దరు ఎస్సైలు, ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్లు, 9 మంది కానిస్టేబుళ్లను బదిలీ చేయడం పోలీస్ శాఖలో చర్చనీయాంశమైంది. అంతా కొత్తవారే టాస్క్‌ఫోర్స్‌లో పనిచేస్తుండటం, అనేక ఆరోపణలు వచ్చిన క్రమంలో సీపీ ఈ నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలో ఇటీవల జరుగుతున్న కొన్ని ఘటనల సమాచారం సైతం టాస్క్‌ఫోర్స్ విభాగానికి తెలియకపోవడంతో సీపీ టాస్క్‌ఫోర్స్ విభాగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.



టాస్క్‌ఫోర్స్ గాడిన పడేనా?

ఇతర విభాగాలనూ సీపీ ప్రక్షాళన చేసేనా

- ఆ విభాగం ఏసీపీ పోస్టు ఖాళీ
- ట్రాఫిక్, సీసీఎస్, న్యాబ్ పనితీరుపై అనేక ఆరోపణలు
- ఏళ్లుగా పాతుకు పోతున్న సిబ్బంది
- భయపెడుతూ నెలవారీ వసూళ్లు
- వసూళ్ల సూత్రధారులపై చర్యలేకపోవడంపై విమర్శలు
- ఫజిల్ గేముల్లా ట్రాఫిక్ బారికేడ్లు

నిజామాబాద్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గతంలో పోలీసు కమిషనర్‌గా పనిచేసిన కల్మేశ్వర్ సింగెనెవార్ టాస్క్‌ఫోర్స్ విభాగాన్ని ప్రక్షాళన చేసే క్రమంలో బదిలీ అయ్యారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీగా పనిచేసిన విష్ణుమూర్తిపై అనేక అవినీతి ఆరోపణలు, ఇష్టారీతిన వసూళ్లు చేసిన ఆరోపణలు అప్పట్లో జిల్లా పోలీస్ శాఖలో సంచలనంగా మారగా ఏసీపీపై మొదట బదిలీ వేటు ఆ తర్వాత సస్పెండ్ చేశారు. అప్పటి నుంచి టాస్క్‌ఫోర్స్ ఏసీపీ పోస్టు ఖాళీగా ఉంది. సీసీఎస్ ఏసీపీకే టాస్క్‌ఫోర్స్ అదనపు బాధ్యతలను అప్పగించారు. సీపీగా పని చేసిన కల్మేశ్వర్ అప్పట్లో టాస్క్‌ఫోర్స్ విభాగంలో పనిచేసిన సీఐ, ఎస్సై, కానిస్టేబుళ్లను ఇతర విభాగా లకు బదిలీ చేశారు. ఆ తర్వాత ఆయన బదిలీ కాగా కామారెడ్డి ఎస్పీ సింధూశర్మకు నిజామాబాద్ సీపీ ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వగా ఆమె టాస్క్‌ఫోర్స్ విభాగంపై పెద్దగా దృష్టి పెట్టలేదు. దీంతో టాస్క్‌ఫోర్స్ విభాగం అస్తవ్యస్తంగా మారింది.

కనిపించని సీసీఎస్, సైబర్ క్రైమ్, న్యాబ్ కార్యక్రమాలు..

పోలీసు వ్యవస్థలో టాస్క్‌ఫోర్స్ ట్రాఫిక్ విభాగం తర్వాత ముఖ్యమైనది సీసీఎస్, సైబర్ క్రైమ్, న్యాబ్ విభాగాలు. సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ విభాగాలు సంయుక్తంగా కొన్ని కార్యక్రమాలు చేస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అంత ప్రభావం చూపడం లేదు. ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ సైబర్ క్రైమ్‌లో రూ.3 లక్షలు పోగొట్టుకున్నట్లు సమాచారం. ఈ విషయంలో కానిస్టేబుల్ పరువు పోతుందని ఫిర్యాదు చేయనట్లు తెలుస్తోంది. నార్కోటిక్ అనాలసిస్ బ్యూరో (టీఎస్ న్యాబ్)కు ఎస్పీగా పనిచేసిన సాయి చైతన్య అక్కడ ఆ విభాగాన్ని పరుగులు పెట్టించగా ఇక్కడ మాత్రం న్యాబ్ పనితీరు ఆశించిన మేర జరగడం లేదు. కేవలం అవగాహన కార్యక్రమాలకే తప్ప ఎక్కడ కూడా గంజాయి, ఆల్ప్రాజోలంను పట్టుకున్నట్లు దాఖలాలు కనిపించడం లేదు.

ఇతర విభాగాల పనితీరుపై..

టాస్క్‌ఫోర్స్ విభాగాన్ని ప్రక్షాళన చేసేందుకు సిద్ధమైన సీపీకి ఇతర విభాగాల పనితీరుపై కూడా అనేక ఆరోపణలు వస్తున్నాయి. ట్రాఫిక్ విభాగంపై అనేక ఆరోపణలు ఉన్నాయి. గతంలో ట్రాఫిక్ ఏసీపీగా పనిచేసిన నారాయణపై అవినీతి ఆరోపణలు రాగా ఆయనను హైదరాబాద్‌కు బదిలీ చేశారు. అయినా ట్రాఫిక్ విభాగంలో వసూళ్ల పర్వం ఆగడం లేదు. ఇటీవల ట్రాఫిక్ విభాగంలో కానిస్టేబుల్, హోంగార్డులను సీపీ సస్పెండ్ చేయగా అసలు వసూళ్లపై సూత్రధారులపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం విమర్శలకు తావిస్తోంది. పైఅధికారుల ఆదేశాలు లేకుండా కిందిస్థాయి సిబ్బంది వసూళ్లకు పాల్పడే అవకాశం

మిగతా 8వ పేజీలో...

జడ్పీపై కాషాయ జెండా ఎగరవేస్తాం

- ప్రతి కార్యకర్త మోదీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- గెలుపు గుర్రాలకే పార్టీ టికెట్
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి

సుభాష్‌నగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఇందూరు జిల్లా పరిషత్‌పై కాషాయ జెండా ఎగరవేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మహాజన సంపర్క్ అభియాన్ సమావేశంలో పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుంచి ప్రతి ఇంటికి వెళ్లి నరేంద్రమోదీ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పేర్లు మార్చి ఫాయిదా తీసుకుంటుందని విమర్శించారు. ఎంపీ అర్వింద్ ధర్మపురి రెండు సార్లు ఇప్పటికే సర్వే నిర్వహించారని, గెలుపు గుర్రాలకే టికెట్ వస్తుందని తెలిపారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లెగంగారెడ్డి మాట్లాడుతూ బూత్ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, పెద్దోళ్ల గంగారెడ్డి, స్రవంతిరెడ్డి, లక్ష్మీనా రాయణ, న్యాలం రాజు, పద్మారెడ్డి పాల్గొన్నారు.

'మత్తు'పై ఉక్కుపాదం

- మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై గట్టి నిఘా
- డోపమ్స్ పోర్టల్ ద్వారా డ్రగ్ పెడ్లర్స్ అనుమానితుల గుర్తింపు
- మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ

8

16 వరద గేట్ల ద్వారా నీటి విడుదల

- ఎస్సారెస్పీకి లక్షా 50వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- ప్రాజెక్టు నుంచి 81 వేల క్యూసెక్కుల నీటి విడుదల

8





ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని సమీక్షిస్తున్న కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

ఎరువుల కొరత లేదు

- రైతులకు సరిపడా నిల్వలు
- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

ఆలూర్/సుభాష్‌నగర్, ఆగస్టు 120 (ఆంధ్రజ్యోతి): రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, జిల్లా వ్యాప్తంగా ఎక్కడా ఎరువుల కొరత లేదని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ఆయన బుధవారం ఆలూర్ మండల కేంద్రంతో పాటు కల్లెడ గ్రామంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా కల్లెడి గ్రామంలో పీహెచ్‌సీని సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలను సమీక్షించారు. అనం తరం సహకార సంఘం ఎరువుల గోదాం తనిఖీ చేసి అక్కడ నిల్వ ఉంచిన ఎరువుల పరిస్థితిని పరిశీలించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు. 30 పడకల ఆస్పత్రి పనులను పరిశీలించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్యనగర్, ప్రగతినగర్, ఖిల్లారోడ్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, తహసీల్దార్ రమేష్, ఏఆర్ఐ రేణుక, పంచాయితీ కార్యదర్శి చంద్రశేఖర్, డాక్టర్ ప్రకాష్, హెచ్‌ఎం నాగరాజు, రణయ్‌తేజ్, నగర పాలక సంస్థ సానిటేషన్ సిబ్బంది సాజిద్ అలీ, ప్రభుదాస్, మహిపాల్, తదితరులు ఉన్నారు.



మద్యం టెండర్లకు వేళాయే..

- దరఖాస్తు రుసుం పెంచుతూ ఉత్తర్వులు జారీ
- టెండర్ ధర రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంపు
- త్వరలో వెలువడనున్న తేదీలు..
- రెండేళ్ల క్రితం జిల్లా వ్యాప్తంగా 3,750 దరఖాస్తులు
- ఈసారి లక్ష్యం 5వేలకు పైగానే..

సుభాష్‌నగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నూతన మద్యం టెండర్ల దరఖాస్తు ధరను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. రెండేళ్ల క్రితం దుకాణాలు దక్కించుకున్న వారి విక్రయ గడువు ముగుస్తుండటంతో ముందుగానే 2025-27 సంవత్సరానికి టెండర్ ప్రక్రియను ప్రారంభించింది. ఈ మేరకు ప్రభుత్వం టెండర్ల దరఖాస్తు ధరను రూ. 2లక్షల నుంచి రూ. 3లక్షలకు పెంచుతూ మార్గదర్శకాలను రూపొందించింది.

యథాతథంగా రిజర్వేషన్లు..

2023-25 సంవత్సరానికి గాను రిజర్వేషన్లను యథాతథంగా ఉంచారు. గౌడ కులసులకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. దీంతో జిల్లాలో గౌడ కులస్తులకు 11, ఎస్సీలకు 11, ఎస్టీలకు 2 రిజర్వేషన్ ద్వారా దక్కనున్నాయి. రిజర్వేషన్ స్థానాల్లో కూడా గతంలో ఎక్కువ పోటీ ఏర్పడింది. రిజర్వేషన్ దుకాణాలకు జిల్లాలో ఎక్కడెక్కడ రిజర్వేషన్ కల్పించాలో లక్కీడ్రా ద్వారా దుకాణాలను కేటాయించనున్నారు.

102 మద్యం దుకాణాలకు టెండర్లు..

జిల్లాలో 102 మద్యం దుకాణాలకు టెండర్లు వేయడానికి నోటిఫికేషన్ జారీ చేశారు. నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 35, ఆర్మూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 26, బోధన్ 18, భీంగల్ 12, మోర్తాడ్ 11 మద్యం దుకాణాలకు టెండర్లను నిర్వహించనున్నారు.

గత టెండర్‌లో 3,750 దరఖాస్తులు..

జిల్లాలో 102 మద్యం దుకాణాలకు గాను గత టెండర్‌లో 3,750 దరఖాస్తులు నమోదు అయ్యాయి. దీంతో జిల్లాలో దరఖాస్తుల ద్వారా

మిగతా 8వ పేజీలో...



జిల్లాలోనూ నకిలీలపై ఆరా


- జిల్లాలో రెగ్యులర్ అయిన 130 కాంట్రాక్టు లెక్చరర్లు
- వారి సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

8



నగరపాలక సంస్థ కమినర్‌గా యాదగిరి రావు

సుభాష్‌నగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ కమిషనర్‌గా యాదగిరి రావును నియమిస్తూ రాష్ట్ర మున్సిపల్ సెక్రెటరి శ్రీదేవి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం కమిషనర్‌గా ఉన్న దిలీప్‌కుమార్ స్థానంలో యాదగిరి రావును నియమించారు. యాదగిరి రావు ప్రస్తుతం సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్‌గా ఉన్నారు. ఆయన గతంలో జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్‌గా పనిచేశారు. కాగా, నిజామమాబాద్‌అడిషనల్ కమిషనర్‌గా రవీంద్ర సాగర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



సోయాకు నై.. మక్కకు జై

- చీడపీడలతో సోయా సాగుకు రైతుల అనాసక్తి
- మక్కజొన్నకు మళ్లిన రైతులు

డొంకేశ్వర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): గత ఏడాది కంటే ప్రస్తుత సంవత్సరం సోయా పంట సాగు సాగానికి సగం తగ్గింది. గత ఏడాది అధిక వర్షాలతో తెగులు సోకడంతో అనుకున్న స్థాయిలో దిగుబడి రాలేదు. దీంతో ఈ ఏడాది సోయ పంట సాగును మండల వ్యాప్తంగా రైతులు తగ్గించారు. నాలుగు ఎకరాలు ఉన్న రైతులు ఎకరం సాగుకు పరిమితమయ్యారు. కొందరు సోయా పంట జోలికి పోకుండా మక్కపంటను సాగు చేశారు. గత ఏడాది మండల వ్యాప్తంగా సోయ పంట 720 ఎకరాలు సాగయ్యింది. ఈ ఏడాది 640 ఎకరాల్లో సాగు చేశారు. గత ఏడాది వర్షాలు సరిగా లేకపోవడం, విత్తనాలు సరిగా మొలకెత్తకపోవడం, చీడపీడల వంటి సమస్యలు రైతులకు ఎదురయ్యాయని రైతులు వాపోతున్నారు.

పెరిగిన మక్క సాగు..

సోయ సాగుచేసే రైతులు మక్కవైపు వెళ్లారు. సోయ పంటతో పోలిస్తే ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునే పంట గట్టికుతుంది. మార్కెట్‌లో కూడా మక్కపంటకు మంచి ధర పలకడంతో రైతులు మక్కవైపు ఆసక్తి చూపుతున్నారు. సోయ పంటను సాగుచేసి నష్టాల పాలు అయ్యేకంటే మక్కను సాగు చేయడం మేలని రైతులు అంటున్నారు. గత ఏడాది మక్క 1600 ఎకరాల్లో సాగైంది. ఈ ఏడాది 1,840 ఎకరాల్లో సాగు చేశారు. ఎకరానికి 30 నుంచి 40 క్వింటాళ్ల రానుంది. లోకల్ మక్కతో పాటు సీడ్ మక్కను కూడా రైతులు సాగుచేస్తున్నారు. సీడ్ మక్క బుట్టతో వ్యాపారులు కొనుగోలు చేయడంతో రైతులు మక్కసాగుకు ఆసక్తి చూపుతున్నారు.

సోయా పంటను పూర్తిగా మానేశారు..

:జక్కం కిషన్, సిర్పూర్, రైతు



గత ఏడాది సోయా పంటకు వాతావరణ మార్పులు తెగులు సోకడం వంటి ఇబ్బందులు ఎదుర య్యాయి. దిగుబడి సరిగ్గా రాలేదు. ఈ సారి ఐదు ఎకరాల్లో మక్కపంట వేశాము. సీడ్ మక్కకు మంచి డిమాండ్ ఉంది. మక్కను బుట్టతో వ్యాపారులు కొనుగోలు చేస్తారు. మక్కపంట శ్రమ ఎక్కువైనా దిగుబడి ఎక్కువగానే వస్తుంది. అందుకే రైతులందరు మక్కనే సాగుచేస్తున్నారు.

పాడిపంటలు సమృద్ధిగా పండాలి



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

బోధన్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): అమ్మవారి ఆశీస్సులతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని బోధన్‌లోని కందారి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం కందారి మైసమ్మ ఆలయ 21వ వార్షికోత్సవం సందర్భంగా మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఒడిబియ్యం నింపి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు, ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉద్మీర్ నరసింహ, సిద్ద విజయ్, శ్రీకాంత్, నితిన్, శ్రీకర్, కే.లక్ష్మణ్, మాసుల సురేష్, ఉద్మీర్ సాయిలు, సాయిలు,పోతయ్యలతో పట్టణ ప్రముఖులు, మున్నూరు కాపు కుల సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

సాలూర,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): సాలూర మండలం ఫత్తేపూర్ గ్రామంలో బుధవారం మహాలక్ష్మి, పోచమ్మ విగ్రహాలు ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ లావణ్య దంపతులు మరియు పోలీస్ పటేల్ వెంకట్ పటేల్‌లు ప్రత్యేక పూజలు చేశారు. యజ్ఞాలు, హోమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గంగాధర్, శంకర్, దత్తాత్రి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఆటోల పట్టివేత



పోలీస్ స్టేషన్‌లో ఉంచిన ఆటోలు

ఎడపల్లి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండలంంలోని బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారి గుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఏడు ఆటోలను, ఒక వ్యానును బుధవారం ఎడపల్లి పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలకు నామమాత్రపు జరిమానా వేయడంతో ఆటోవాలా ఇసుక మాఫియా పెట్రేగిపోతుంది. పోలీసులు, రెవెన్యూ అధికారులు చుట్టం చూపుగా అప్పుడప్పుడు ఇలా పట్టుకుని అలా వదిలేస్తున్నారు. ఇలా ప్రతి రోజు పదుల సంఖ్యలో ఆటోలలో ఇసుక అక్రమంగా రవాణా అవుతున్న అప్పుడప్పుడు పట్టుకున్న ఆటోల విషయాలను మీడియాకు వెల్లడించడానికి పోలీసులు వెనుకడుగు వేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఆటోలపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రెంజల్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): మండలంలోని నీలా గ్రామ శివారులో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొన్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. బుధవారం సాయంత్రం హంగర్గ శివారు నుంచి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా నీలా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను నీలా గ్రామ శివారులో పట్టుకుని ట్రాక్టర్ డ్రైవర్‌తో పాటు ఓనర్‌పైన కేసు నమోదు చేసి తదుపరి విచారణకు మైన్స్ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

బెల్టుషాపులో చోరీ

ఆలూర్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): ఆలూర్‌మండలంమిర్దాపల్లిలో ఉన్నబెల్టుషాపులో దొంగలు చోరీకి పాల్పడ్డారు. మంగళవారం రాత్రిషాపును మూసివేసి ఉదయం 7గంటలకు వెళ్లి చూసే సరికి తెరిచి ఉండడంతో విస్తుపోయిన షాపుయజమాని ఇందులో 28వేల నగదు, రూ.10వేల వస్తు వులు పోయినట్లుగా నిర్ధారించుకొని పోలీస్‌లకు సమాచారం ఇచ్చి సీసీటీవీ పుటేజిని పోలీస్‌లకు అందిచినట్లుగా షాపు యజమాని భాస్కర్ తెలిపారు.

మొరం తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

మోస్రా,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): మండలంలోని చేనెంబర్ తాండ దుబ్బ అటవీ ప్రాంతంలో అక్రమ మొరం రవాణా చేస్తున్న టిప్పర్ పట్టి వర్ని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు మోస్రా తహసీల్దార్ బి.రాజశేఖర్ పేర్కొన్నారు. అనుమతి లేకుండా మొరం కాని ఇసుక గాని అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రాజశేఖర్ హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మొరం ఇసుక కావాలంటే సంబంధిత అధికారుల పర్మిషన్ తీసుకోవాలని మొరం మాఫియా చేస్తున్న వారు మాయమాటలు చెప్పి ఇందిరమ్మ ఇళ్ల పేరిట మొరం తరలిస్తూ లబ్దిదారులు వచ్చి వాళ్లకు అనుకూలంగా మాట్లాడవద్దని అవసరం ఉన్న వారు అనుమతి తీసుకుంటే సహకరిస్తామని ఆయన అన్నారు.

రాంపల్లి అటవీ ప్రాంతంలో మహిళా హత్య



చిన్నక్క(ఫైల్)

లింగంపేట, అగస్ట్ 20 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండల కేంద్రంలోని మత్తడికింది పల్లెకు చెందిన చిన్నక్క(41)ను మండలంలోని రాంపల్లి అటవి ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి హత్య చేసినట్లు ఎస్సై దీపక్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ఈనెల 5న మత్తడికింది పల్లెకు చెందిన ఇరగదిండ్ల చిన్నక్క కనబడుట లేదని పిర్యాదు రావడంతో మిస్సింగ్ కేసును నమోదు చేసినట్ల ఎస్సై తెలిపారు. బుధవారం రాంపల్లి అటవి ప్రాంతంలో మహిళా మృతదేహం ఉందని సమాచారం అందగా మిస్సింగ్ కేసు పెట్టిన వారి బందువులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి చూసి చిన్నక్కగా గుర్తించారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తి హత్య చేసినట్లుగా అనుమానం వ్యక్తం చేస్తూ కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎమ్మార్పీఎస్ సన్నాహక సభను విజయవంతం చేయండి

కోటగిరి,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణ కేంద్రంలో ఈ నెల 23వ తేదీన ఎమ్మార్పీఎస్ తలపెట్టిన సన్నాహక సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సహయ కార్యదర్శి పోచీరాం కోరారు. కోటగిరి మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దివ్యాంగులు, వృద్దులు, బీడీ కార్మికులు, ఇతర పించన్‌దారుల పించన్‌ల పెంపు కొరకై సన్నాహక సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హజరుకానున్నారని ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో హజరుకావాలని ఆయన కోరారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

కోటగిరి/ వేల్పూర్/ ఆర్మూర్/ బీమ్‌గల్/ కమ్మర్‌పల్లి/ నందిపేట/ పెద్దకొడప్‌గల్/ మోర్తాడ్/ ఆర్మూర్ టౌన్, ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలో బుధవారం దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్‌కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ షాహీద్, ఏఎంసీ చైర్మన్ హన్మంతు, నాయకులు కొట్టం మనోహర్, బర్ల మధు, కొల్లూర్ రమేష్ ఆనంద్, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి ఉత్సవాలను కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్వర్యంలో బుధవారం ఘనంగ నిర్వహించారు. కమ్మర్‌పల్లి బస్టాండ్ వద్ద గల రాజీవ్‌గాంధీ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షులు సుంకెట రవి, పూలమాలలు వేసి ఘనంగ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల బుచ్చిమల్లయ్య, గణేష్ గౌడ్, సింగిరెడ్డి శేఖర్, పూజారి శేఖర్, నిమ్మ రాజేంద్ర ప్రసాద్, అజ్మత్ హుసేన్ , అబ్దుల్‌ఖాదర్, అజాహరోద్దీన్, జగదీశ్, అశోక్, ఊట్నూర్ ప్రదీప్,సుంకరి రాజేశ్వర్, గంగాధర్, శ్రీనివాస్, నాగరాజు, సతీష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నందిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్‌దేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంటట ఇంద్రుడు, ఐలాపూర్ సొసైటీ చైర్మెన్ మీసాల సుదర్శన్, మాజీ చైర్మెన్ మోహన్ రావు, మండల అధ్యక్షులు మంద మహిపాల్, సీనియర్ నాయకులు దేగాం గంగారెడ్డి, పిప్పెర సాయరెడ్డి గాదారి గోపి, బైండ్ల ప్రశాంత్, తదితరులు ఉన్నారు.భారతదేశానికి చిన్న వయస్సులోనే రాజీవ్‌గాంధీ ప్రదానిగా పనిచేసిన సేవలు మరువలేనివని పెద్దకొడప్ గల్ మండల కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్ర మంలో నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి నాగి రెడ్డి, నాగ్‌నాథ్‌పటేల్, నారాయణ, కల్లూరి బాల్‌రాజ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మోర్తాడ్‌మండల కేంద్రంలోని ప్రజాభవనంలో బుదవారం దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ప్రజనిలయంలో ఘనంగా జరి పారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రా ములు రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పుప్పాల అశోక్, పై శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్‌లు మహిపాల్, నవీద్, రంజిత్, నాయకులు సంతోష్, దేవేందర్, నవీన్, కిషన్, నాగాభూషన్, ఎంసి గంగాధర్, శ్రీధర్, జైడి గంగారెడ్డి, అర్గుల రమేష్, అర్షద్ పాల్గొన్నారు.



రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు



కోటగిరిలో కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



హైదరాబాద్‌లో రాజీవ్ గాంధీ జయంతి



కమ్మర్‌పల్లిలో రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులు

ఆధునిక పద్ధతిలో వరి సాగుచేయాలి

డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

బోధన్/నవీపేట,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): రైతులు ఆధునిక పద్దతిలో వరిపంట సాగు చేసి అత్యధిక దిగుబడి సాధించాలని, వరిపంట సాగులో నూతన పద్దతులను అవలంబించాలని శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం బోధన్ మండలంలోని పెంటాఖుర్దు గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు వరిపంట సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు. ఆధునిక పద్ధతులు అవలంబిచడం ద్వారా రైతులకు పెట్టుబడి భారం తగ్గి కూలి ఖర్చులు, సమయం ఆదా అవుతుందన్నారు. నీటి వినియోగం నియంత్రణలో ఉంటుందని వీటి వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు.



వరిపంటను పరిశీలిస్తున్న ఏవో నవీన్ కుమార్

రైతులు తమ పంట పొలాలను భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు, మందుల వినియోగం తగ్గించుకోవడం వల్ల పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, గ్రామ పెద్దలు శ్రీనివాస్ రావు, నాగేశ్వర్ రావు, వ్యవసాయ శాఖ ఏఈవో సాయి చరణ్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డీఎస్ గణేష్ సాగర్, ఫణీంద్ర, ప్రశాంత్‌లతో ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు. నవీపేట మండల వ్యవసాయ శాఖ అధికారి నవీన్ కుమార్ బుధవారం మండలంలోని రాంపూర్‌లో వరిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు చోట్ల వరిపంటకు సోకిన నల్లి పురుగులు లేదా కంకి నల్లి సోకగా దాని నివారణకు రైతులకు తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రమేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు భోజనాల ఏర్పాటు



భోజనాన్ని అందజేస్తున్న రాము తదితరులు

రుద్రూరు,ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి): ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు రుద్రూర్ మండల కేంద్రంలోని బోయివాడలో దాదాపు 40ఇళ్లల్లోకి వరద నీరు రావడంతో నిరాశ్రయులయ్యారు. బాధిత కుటుంబాలకు బాలికల పాఠశాలలో తాత్కాలిక సెల్టర్ ఏర్పాటు చేశారు. వారికి రుద్రూరు మండల మాజీ సోసైటీ అధ్యక్షుడు పత్తిరాము బుధవారం భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ బాధిత కుటుంబాల సమస్యను రాష్ట్ర వ్యవసాయ సలహదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. మాజీ జడ్పీటీసీ నారోజి గంగారాం, మాజీ ఉప సర్పంచ్ నర్సయ్య, తోట సంగమయ్య, కోడె శంకర్, అక్కపల్లి నాగేందర్, తోట అరుణ్, పార్వతి ప్రవీణ్, పత్తి నవీన్, నవీన్, పవన్ ఉన్నారు.

మహాధర్నా పోస్టర్ల ఆవిష్కరణ

రెంజల్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్దరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ పీఆర్‌టీయూ నిర్వహించే మహాధర్నా కార్యక్రమం సెప్టెంబర్ 1వ తేదిన హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో తలపెట్టిన మహధర్నాను రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉపాధ్యాయులు హజరైన సభను విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు సోమలింగం గౌడ్, కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం పీఆర్‌టీయూ మహధర్నా పోస్టర్ల ఆవిష్కరణను ఎంఈవో అంజనేయులు ఆవిష్కరించారు. మండలంలో ఉన్న ఉపాధ్యాయులందరు మహధర్నాకు తరలివచ్చి సభను విజయవంత చేయాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల కోసం పీఆర్‌టీయూ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేట్ అధ్యక్షులు తాహెర్, మండల మహిళ ఉపాధ్యక్షురాలు అపర్ణ, కార్యదర్శి రాజశ్రీ, కృష్ణ శ్రీరాం, శంకర్, అయుబ్, ఆనంద్, బాలకృష్ణ గంగారాం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేటలో..

నవీపేట,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో జరిగే మహధర్నాకు సంబంధించిన పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఈ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు భూమయ్య, సుధాకర్ రెడ్డి, లక్ష్మణ్, హన్మారెడ్డి, రాధ పాల్గొన్నారు.

ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

మోర్తాడ్, ఆగస్టు 20: (ఆంధ్రజ్యోతి) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు మగ్గిడి ప్రవీన్ కోరారు. బుధవారం స్థానిక బాలికల పాఠశాలలో పీఆర్టీయు రాష్ట్ర సంఘం పిలుపుమేరకు మహాధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. సెప్టెంబరు 1 జరిగే మహాదర్నాను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాగ్గిడి ప్రవీన్, ప్రగత్‌కు మార్, రవి, రాములు, అశోక్, శ్యాం, రమణ చారి, దీపిక, పద్మ, భూలక్ష్మీ, సురేష్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మోర్తాడ్, ఆగస్టు 20: (ఆంధ్రజ్యోతి) మండలంలోని దోన్కల్ గ్రామంలో బుధవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణిని చేశారు. చెక్కులను మంజూరు చేయించిన బాల్కొండ నియోజికవర్గ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌కు లబ్దిదారులు ధన్యవాదాలుతెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం అనీల్, బాస మల్లికార్జున్, అరుణ్, రవి, మహేందర్, కల్లెంరవి, గడ్డంసతీష్ పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న దృశ్యం.

ఎడపల్లి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని జైతాపూర్ గ్రామంలో గల మహాలక్ష్మి మందిరం ప్రహరీ గోడ నిర్మాణానికి బుధవారం బీజేపి పార్టీ మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పలు అభివృద్ది పనులకుగాను నిజామాబాద్ ఎంపీ తన నిధుల నుండి 16 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని, అందులో నుండి 3 లక్షల రూపాయలతో గ్రామంలోని మహాలక్ష్మి మందిరం ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గోపూరు సాయరెడ్డి, బిజేపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గెంటె శ్రీనివాస్, కార్యదర్శి రాకేష్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు కేదారినాథ్, రాజశేఖర్, గంగరాజు, రాజ్ కుమార్, చంద్రం, భూమగౌడ్, శ్రీనివాస్ గౌడ్, మధుగౌడ్, నరేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు బెంచీలు, కుర్చీల వితరణ

ఎడపల్లి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని వడ్డాపల్లి గ్రామంలో గల మండల ప్రాథమిక పాఠశాల పాఠశాల విద్యార్థులకు బుధవారం ఐడీబీఐ బ్యాంక్ నిజామాబాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు 20 బెంచీలు, 3 టేబుళ్లను అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి ఆధ్వర్యంలో 4 కుర్చీలను, విద్యార్థులకు పండ్ల రసాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రీజనల్ మేనే జర్ వెంకటేష్, బ్రాంచ్ మేనేజర్ అరవింద్, మండల విద్యాశాఖ అధికారి గాలెప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్చన, ఉపాధ్యాయులు సౌజన్య, ప్రవీణ్, ఎడపల్లి లయన్స్ క్లబ్ ప్రతినిధులు, విద్యార్థులు ఉన్నారు.

వరకట్నం వేధింపులతో వివాహిత ఆత్మహత్య



కరీంనగర్ క్రైం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): భర్తతోపాటు అత్తింటివారి వరకట్నం వేధింపులు భరించలేక కరీంన గర్‌లో నివాసం ఉంటున్న కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మం డలం సోమార్‌పేటకు చెందిన భావన అలియాస్ మానస(26) మంగళవారం అర్ధరాత్రి ఉరేసుకొని ఆత్మ హత్య చేసకుంది. మృతురాలి తండ్రి, పోలీసుల వివరాల ప్రకారం.. సోమార్‌పేటకు చెందిన భావనకు గాంధారి మండలం పేట్‌సంగెం గ్రామానికి చెందిన అబ్రం జ్ఞానే శ్వర్‌తో 2023 నవంబరులో వివాహమైంది. వీరికి 6 నెలల కూతురు ఉంది. వివాహ సమయంలో 16 తులాల బంగారం, రూ.లక్ష నగదు, ఇతర లాంఛనాలు ఇచ్చారు. అబ్రం జ్ఞానేశ్వర్ కరీంనగర్‌లోని ఓ హోటల్‌లో కెప్టెన్‌గా పనిచేస్తూ భార్య, కూతురుతో కలిసి స్థానిక భగత్‌నగర్‌లో అద్దె ఇంటిలో ఉంటున్నాడు. ఏడాది నుంచి భర్త, అత్త, మామ, ఆడపడుచులు అదనపు కట్నం తేవాలంటూ భావనను మానసికంగా వేధిస్తున్నారు. తండ్రి ఆస్తిలో 3వ వంతు తేవాలని వేధించేవారు. ఈ విషయాన్ని తరచూ భావన తన తండ్రి, తల్లి చెప్పుకుంటూ బాధపడుతుండేది. ఈ బాధలు తాళలేక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని తండ్రి కిష్టయ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కరీంనగర్ ఏసీపీ వెంకటస్వామి, సీఐ రాంచందర్‌రావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. భర్త, అత్త,మామ, ఆడపడుచులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ప్రశాంతంగా ఉత్సవాలను జరుపుకోవాలి

కామారెడ్డి రూరల్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి):వినాయక చవితి ఉత్సవాలకు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ రంజిత్ తెలిపారు. బుధవారం అడ్లూర్‌లో శాంతికమిటి సమావేశం నిర్వహించి విగ్రహాల ఏర్పాటులో తీసుకోవాలని జాగ్రత్తలను సూచించారు. డీజేలనుఎక్కడ వినియోగించకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, సంతోష్,నారాగౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

నీరు గారుతున్న అవెన్యూ ప్లాంటేషన్

ముప్కాల్ , ఆగస్టు 120 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయంలో అవెన్యూ ప్లాన్‌టేషన్ కొరకు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అధికారులు రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు పెరిగి పెద్దగైన తర్వాత ప్రస్తుతం గొడ్డలి పెట్టుకు గురవుతున్నాయి. ఆకుపచ్చ తెలంగానే లక్ష్యంగా పచ్చదనాన్ని పెంచేందుకు వందల కోట్లు ఖర్చు చేసి మొక్కలను నాటిస్తుంది. కేవలం మొక్కలను నాటి చేతులు దులుపుకోవడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతను కూడా అధికారులకు అప్పజెప్పింది. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు పెరిగి అందాన్ని ఇచ్చిన చెట్లను కొందరు వ్యక్తులు చెట్లను నరుకుతున్నారు. తాజాగా ముప్కాల్ మండలంలోని నల్లూర్ నుండి వెంచిర్యాల్ వరకు గల పెద్దవాగు రోడ్డులో నాటిన హరితహారం మొక్కలు గొడ్డలి పెట్టుకు బలయ్యాయి. ఒక పక్క హరితహారం మొక్కల సంరక్షణ కోసం ఆర్భాటంగా ప్రచారం నిర్వహిస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో మాత్రం పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వ కళాశాలకు గ్రీన్ సైన్‌బోర్డు వితరణ



గ్రీన్ సైన్‌బోర్డును అందజేస్తున్న రెంజర్ల గంగారాం.

కమ్మర్‌పల్లి, ఆగస్టు 20: (ఆంధ్రజ్యోతి) కమ్మర్‌పలల్లి మండల కేంద్రంలోని ప్రభు త్వ జూనియర్ కళాల విద్యా ర్థుల సౌకర్యార్థం మోర్తాడ్ మం డలం దొన్కల్ గ్రామా నికి చెం దిన బద్దం సరిత రెడ్డి తండ్రి రైతు నాయకుడు బద్దం నర్సారెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన కుచుకుల ఫౌడేషన్ ఆధ్వర్యంలో గ్రీన్ సైన్‌బోర్డును వితరణ చేశారు. బీజేపి సీనియర్ నాయకులు రెంజర్ల గంగారాం, చింత ప్రవీన్ కుమార్ కళశాల అద్యాపకులకు అందజేశారు.

పాఠశాలకు బెంచీల అందజేత

నవీపేట,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): మండలంలోని అబ్బాపూర్(బి)తాండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బుధవారం నిజామాబాద్‌కు చెందిన రంజిత్ కుమార్ 8వేల విలువ చేసే రెండు కుర్చీలు, నాలుగు బెంచీలను వితరణ చేశారు. ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆదినాగలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని మహిళ సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి

● మండల ప్రత్యేక అధికారి తిరుమలరావు

కమ్మర్‌పల్లి, ఆగస్టు 20: (ఆంధ్రజ్యోతి) ప్రభుత్వం మహిళ సంఘాల సభ్యులకు అద నంగా ఆదాయాన్ని అందజేసే నిమిత్తం పాఠశాల విద్యార్థుల ఏకరూప ఎనదుస్తూల తయారిలో బాగంగా నాబార్డ్ వారి అధ్వర్యంలో కట్టింగ్, స్టిచ్చింగ్‌లో తగు శిక్షణను ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన 15 రోజుల శిక్షణ కేంద్రాన్ని సద్వి నియోగం చేసుకుంటు తర్ఫీదు పొందాలని కమ్మర్‌పల్లి మండల ప్రత్యేక అధికారి పీడి తిరుమలరావు అన్నారు. బుధవారం కమ్మర్‌పల్లి మండలకేంద్రంలోని ఐకేపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజా శ్రీనివాస్, ఐకేపి ఏపీఎం కిరణ్ కుమార్, సిసిలు బలేరావు రవి, సుంకరి నవీన్, బాగ్యలక్ష్మీ, పీర్య, లేఖ్య, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళ శిక్షకులు పాలొన్నారు.

ప్రవీణ్‌కు ఓయూ డాక్టరేట్

నవీపేట,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): మండలంలోని మహంతంకు చెందిన డాక్టర్ ప్రవీణ్ నీరడి మంగళవారం హైదరాబాద్‌లో పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. ఆర్మూర్ గిరిజన గురుకుల పాఠశాలలో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్‌గా ఆయన పని చేస్తున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో ఆంగ్ల విభాగంలో ఆయన పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఎక్స్‌ప్లోరింగ్ ది టెక్నిక్స్ ఆఫ్ డెవలపింగ్ రైటింగ్ స్కిల్స్ ఆఫ్ ట్రైబల్ స్టూడెంట్స్ అనే అంశంలో పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టా పొందారు.

రైతు పొలంబాట



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఈఈ

రెంజల్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): రైతులకు నిరంతరం విద్యుత్ పంపిణీలో జాప్యం రాకుండా తగిన చర్యలు చేపడతామని ట్రాన్స్‌కో ఏఈ మక్దూమ్ అలీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు ఎటువంటి కరెంట్ సమస్యలు వచ్చిన తాము పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటామన్నారు. విద్యుత్ పంపిణీలో ఎటువంటి జాప్యం లేకుండా నిరంతర విద్యుత్‌ను అందిస్తామమన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ ఎండీ హజర్, సీనియర్ లైన్‌ఇన్‌స్పెక్టర్ లింగం యాదవ్, అసిస్టెంట్ లైన్‌మెన్ మక్దూమ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

టీఎల్‌ఎమ్ - ఎఫ్‌ఎల్‌ఎం మేళా



మాట్లాడుతున్న ఎంఈవో ఆనంద్‌రావు

ఏర్గట్ల/రెంజల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోబుధవారం టీఎల్‌ఎమ్ -ఎఫ్‌ఎల్‌ఎమ్‌మేళ నిర్వహించారు. ఈసందర్బంగా మండల విద్యాధికారి ఆనంద్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధన అభ్యాసన సామాగ్రి ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు అర్ధ వంతంగా బోధన అందుతుందని అన్నారు. అనంతరం ఉపాధ్యాయుల ప్రదర్శనలకు పరి శీలించారు.ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ ఎం కృష్ణచారి, ఉపాధ్యాయులు ప్రవీణ్ శర్మ, రాజశేఖర్, ప్రసాద్, పలు పాఠశాలల ఉపా ధ్యాయులు పాల్గొన్నారు. రెంజల్ మండలంలోని సాటాపూర్ ప్రైమరీ పాఠశాలలో బుధవారం మండల స్థాయి ఎఫ్‌ఎల్‌ఎం(బోధన అభ్యాసన ఉపకరణ)మేళ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి అంజనేయులు ప్రారంభించారు. మండలం నుండి పీఎస్, యుపీఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఈవీఎస్ సబ్జెక్టులపై బోధన ఉపకరణలు తయారు చేసి తీసుకువచ్చిన వాటిని ఎంఈవో ఆంజనేయులు పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బోధన అభ్యాసన ఉపకరణ మేళ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ అధ్యక్షులు సోమలింగం గౌడ్, ప్రధానోపాధ్యాయులు రేఖ, అనురాధ, వివిద పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోకు బాధ్యతలు

డొంకేశ్వర్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి):డొంకేశ్వర్ మండలఎంపీడీవోగా లింగం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేస్తున్న లక్ష్మీప్రసాద్ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకుఅందించేసంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు.నూతన ఎంపీడీవోను మండల కార్యదర్శులు సన్మానించారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని ఆందోళన

నందిపేట, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేయాలని బుధవారం నందిపేట మండలంలోని ఖుద్వాన్‌పూర్, జోర్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట ఆందోళన చేపట్టారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే పథకం అమలుపై ప్రకటన చేయాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గంగాధర్ ఖుద్వాన్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కండెల నవీన్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కూశన్న, సాయన్న, యమున, రాజుబాయి, పెద్ద పోసాని, స్వరూప, ఏ గంగన్న, రాజన్న ఉన్నారు.

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

మెండోర, ఆగస్టు 120 (ఆంధ్రజ్యోతి): గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఎస్సై సుహాసిని, ఎంపీడీవో లక్ష్మణ్‌లతో కలిసి సీఐ శ్రీధర్‌రెడ్డి గణేష్ ఉత్సవ నిర్వహకులతో, యువజన సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. మండపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలన్నారు. డీజేలకు ఎ లాంటి అనుమతి లేదని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయండి

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 120 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబర్ 1న చేపట్టే మహాదర్నాను విజయవంతం చేయాలని పీఆర్‌టీయు నాయకులు కోరారు.బుధవారం పట్టణంలోని రాం మందిర్ పాఠశాలలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడుతూ..సీపీఎస్ అంతం పీఆర్‌టీయు పంతంగా తీసుకుని పోరాటం చేస్తుందని ఈ దర్నాలోప్రతీ ఉద్యోగ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు అర్బన్ అధ్యక్షుడు గద్దె గంగాధర్ మండల ప్రధాన కార్యదర్శి నర్సింహరెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మణ్‌పటేల్, మోహన్, లక్ష్మీనారాయణ, గంగనర్సయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

నిజాంసాగర్‌కు 'జన'కళ

» ప్రాజెక్టుపై పర్యాటకుల సందడి » కొనసాగుతున్న 16 వరద గేట్లు..



నిజాంసాగర్ వరద గేట్ల ద్వారా దిగువకు వదులుతున్న నీరు

నిజాంసాగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్‌కు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీరు తగ్గుముఖం పట్టలేదు. దీంతో ప్రాజెక్టు వరద గేట్ల నీటి విడుదలను కొనసాగిస్తూనే ఉన్నారు. బుధవారం నాటికి నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి ఎగువ ప్రాంతాల నుంచి 73,300 క్యూసెక్కుల వరకు వరద వస్తోంది. దిగువకు 73,750 క్యూసెక్కుల వరద నీటిని 48 గేట్లలోని 16 గేట్ల ద్వారా విడుదల చేస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1,405 అడుగులు కాగా ప్రస్తుతం 1,403 అడుగులకు చేరింది. నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లను ఎత్తడంతో కర్ణాటక మహారాష్ట్ర నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, హైదరా బాద్ నుంచి సందర్శకులు అధిక సంఖ్యలో వస్తున్నారు. నీటిపారుదల ,పోలీస్ అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. సుల్తాన్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు . సందర్శకుల వాహనాలు నిజాంసాగర్ ప్రాజెక్టుకు తీసుకు వెళ్లకుండా సుల్తాన్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలోని పార్కింగ్ చేయిస్తున్నారు. సందర్శకులు రెండు కిలోమీటర్ల దూరాన గల ప్రాజెక్టుకు కాలినడకన వెళుతున్నారు. సుల్తాన్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల రహదారులు సందర్శకులతో కిటకిటలాడు తూఉన్నాయి. సంగారెడ్డి, హైదరాబాద్, కర్ణాటక ప్రాంతాల నుంచి వచ్చే సంద ర్శకులను 16 గేట్ల సమీపంలోని విఘ్నేశ్వ రుని ఆలయం వద్ద పార్కింగ్ చేయిస్తూ కాలినడకన ప్రాజెక్టును తిలకించడానికి పంపిస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు అం తర్భాగంలో ఉన్న ఛత్రినాక బంగ్లాకు వెళ్ల కుండా రెయిలింగ్ జాలిని ఏర్పాటు చేశారు. నీటిలో తొలిసలాడుతున్న ఛత్రినౌక బంగ్లాను చూస్తూ సందర్శకులు కేరింతలు డుతున్నారు.



దారి పొడుగునా సాగర్‌కు వస్తున్న సందర్శకులు



పర్యాటకులను అదుపు చేస్తున్న పోలీసులు



గుల్లస్తి గార్డెన్‌లో కిటకిటలాడుతున్న సందర్శకులు

పాత పట్టణాన్ని పట్టించుకునేదెవరూ..?



24 వవార్డులోని ప్రధాన రహదారి వెంబడి ఉన్న చెత్తచెదారం



23వవార్డులో విద్యార్థులు పాఠశాలకు వెళ్లే మార్గంలో మురుగునీటి నిల్వ

● పారిశుధ్యలోపంతో తీవ్ర అవస్థలు పడుతున్న ప్రజలు
● దోమలు,ఈగలతో సావాసం...
● సీజనల్ వ్యాధుల భారీనపడుతున్న వైనం
● చెత్తఆటోలు రాక ● ఎక్కడ పడితే అక్కడే చెత్తను పడేస్తున్న ప్రజలు
● పలువార్డులలో కంటికి కనిపించిన వార్డు ఆఫీసర్‌లు
● వార్డు ఆఫీసర్,ఎస్ఐ పనితీరుపై కమీషనర్ పర్యవేక్షణ కరువు
● కలెక్టర్ చెప్పిన కదలని సిబ్బంది

కామారెడ్డిటౌన్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి పాతపట్టణాన్ని పట్టించుకునేవారే కరువయ్యారు.పలు వార్డులలో పారిశుద్ధ్యలోపంతో ప్రజ లు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మురికికాలువల శుభ్రత లేక, చెత్తచెదారంతో దోమలు,ఈగలతో సావాసం చేస్తు సీజనల్ వ్యాధుల భారీనపడుతున్నారు.రోజుల తరబడి చెత్త ఆటోలు రాక ఎక్కడ పడితే అక్కడ చెత్తవే యడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధ భరితంగా మారుతుంది. ఇటీవల కు రుస్తున్న వర్షాలకు నీటి నిల్వలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్న వార్డు ఆఫీసర్‌లు కనీసం అటు వైపు కన్నెతి చూసిన దాఖాలా లు ఉండడం లేదు. కొందరు వార్డు ఆఫీసర్‌లు అయితే ఎక్కడ ఉంటు న్నారో తెలియడం లేదని మాజీ ప్రజాప్రతినిదులు,ఆయావార్డు ప్రజలు పేర్కొంటున్నారు.పాతపట్టణంలో పారిశుధ్య నిర్వహణలోపంపై వార్డు ఆఫీసర్, శానిటరీ ఇన్‌స్పె క్టర్ ఏ విధంగా పనిచేస్తున్నారనే కనీస పర్యవేక్షణను కమీషనర్ చేయడం లేదనే విమర్శలు ప్రజల నుంచి వినిపిస్తు న్నాయి. ఇప్పటికే కలెక్టర్‌పలు మార్లు పట్టణంలోని శానిటేషన్‌పనులు పర్యవేక్షణ చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాచూడాలని చెప్పిన అధికారుల్లో మాత్రం కదలికలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

● శివారు ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానం

కామారెడ్డి మున్సిపల్ కార్యాలయానికి ఆమడదూరంలో ఉంటుంది. ఇక్క డకి ఏ అధికారి వచ్చి చూస్తాడులే అని ఆయా వార్డు ఆఫీసర్‌లు అనుకుం టున్నారో లేదంటే ఇక్కడ ప్రజలు పేద, మధ్యతరగతి వారు ఉన్నారు ...వీరికి మేము ఎందుకు సేవలు అందిస్తామని అనుకుంటున్నారో కాని అస లు పారిశుద్ధ్యంపై అటువైపు కన్నెతి చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తు న్నారు. శివారు ప్రాంతాలైన 20,21,22,23,24 వార్డులలో ఏమూలకు వెళ్లిన ఏపుగా పెరిగిన చెట్లు, ఎక్కడ పడితే అక్కడ చెత్తకుప్పలు కనిపిస్తున్నాయి. మురుగునీరంతా రోడ్డుపై పారుతుంది.గత కొన్నిరోజలుగా చెత్తనుతీసుకు వెళ్లెందుకు అసలు చెత్త ఆటోనే రావడం లేదని పేర్కొంటున్నారు.కొందరు రోజులతరబడి చెత్తను ఇంట్లో ఉంచు కోలేక రోడ్లవెంట పారబోస్తు న్నారని దీంతో ఇతరులకు దుర్వా సనతో పాటు ఈగలు,దోమలతో ఇబ్బందులు తలెత్తు తు న్నాయని వాపోతున్నారు.

● కంటికి కనిపించని వార్డు ఆఫీసర్‌లు

రాష్ట్ర ప్రభుత్వం గత కొన్నినెలలకిందట ప్రతి వార్డుకు వార్డు ఆఫీసర్‌లను కేటాయిం చింది. ఈ వార్డు ఆఫీసర్‌లు ఉదయం 5గంట లకు వార్డు పరిధిలోకి వచ్చి పనిచేయాల్సి ఉంటు ంది. పారిశుధ్య సిబ్బంది హాజరు,వారు ఎక్క డ పనిచేస్తున్నారో తెలుసుకుని వార్డులో ఉన్న ప్రతి మూలను పరిశీలించి జవాన్ సహకారంతో పారిశుధ్య పనులు చేయించాల్సి ఉంటుంది. కానిచాలామంది వార్డు ఆఫీసర్‌లు వార్డులో కంటికి కనిపించడం లేదనే విమర్శ లు వస్తున్నాయి.కొందరు వచ్చిన కేవలం ఇంటి నిర్మాణాలను, ఆస్తి, నీటి పన్ను వ సూళ్లు అంటూ తిరుగుతూ కొద్దిసేపటి తర్వాత వారివ్యాపకాలలో పడిపోతున్నారని ప్రజలు పేర్కొంటు న్నారు.పాత పట్టణంలోని దాదాపు 5 నుంచి 6 వార్డు లలో ఇదే రకంగా వార్డు ఆఫీసర్‌లు పనిచేస్తున్నారు.వీరి పనితీరును పర్యవేక్షించాల్సిన శానిటరీ ఇన్స్‌పెక్టర్, కమీషనర్ అటువైపు కన్నెతి చూడడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతు న్నాయి. ఇటీవల కలెక్టర్ సైతం పలుమా ర్లు పారిశుద్ధ్య పనులు పరిశీలించిన అధి కారుల్లో కదలిక లేకుండా పోయింది. పాతపట్టణంలోనే పేద, మధ్యతరగతికి చెందిన ప్రజల తో పాటు ఎక్కువ జనాభా నివాసం ఉంటుందని కలెక్టర్ ఓ సారి పాతపట్టణంలోని ఆయా వార్డులను పరిశీలిస్తే మున్సిపల్ అధికారుల పనితీరు తెటతెల్లం అవుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి.



రోడ్డుపైన మురుగు నీరు

గూండ్ల చెరువు పరిశీలన



గూండ్ల చెరువును పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ అబిజ్ఞాన్ మాల్వియా

అర్మూర్‌టౌన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): గణపతి నిమజ్జన సందర్భంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలని సబ్ కలెక్టర్ అబిజ్ఞాన్ మాల్వియా అధికారులకు సూచించా రు. బుధవారం పట్టణంలోని గూండ్ల చెరువును ఆయన పరిశీలించారు. ప్రతీ సంవత్సరం గణపతుల నిమజ్జనానికి అధికారులు ఏర్పాటు చేసే పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. గోల్ బంగ్లా నుంచి పెద్ద బజార్, దోభిఘాట్ మీదుగా గణపతులు నిమజ్జనానికి వచ్చేటప్పుడు రోడ్లలో ఎలాం టి అంతరాయం కలుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలి పారు. ఆయన వెంట ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ రాజు, ఆర్‌ఐ దశరత్, పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం అందించాలి



తాండూర్‌లో పంటను చూపెడుతున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే

నాగిరెడ్డిపేట, ఆగస్టు 20 (ఆంధ్ర జ్యోతి): మంజీరా నీటితో మండలంలో వరి పంటలు నీట మునిగి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.40 వేల నష్టపరిహారం అందించాలని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కోరారు. ఆయన బుధవారం మండలంలోని తాండూర్, బంజారా, వెంకంపల్లి గ్రామాలలో నీట మునిగిన వరి పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన నాగిరెడ్డిపేటలో విలేక రులతో మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా మంజీరా నీటి వల్ల మండలంలోని వివిధ గ్రామాలలో పంటలు నీట మునిగి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్న ప్రభుత్వం, పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇంతవరకు ముంపుకు గురైన పంట పొలాలలో నుంచి నీరు తగ్గడం లేదని ఆయన ఆరోపించారు. మండలంలోని వివిధ గ్రామాలలో సుమారు ఐదు వేల ఎకరాల వరకు పంటలు నీట మునిగినట్టు ఆయన తెలిపారు. రైతులకు కావాల్సిన యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, సన్నవడ్లకు రూ400 బోనస్ చెల్లిస్తామన్న ప్రభుత్వం ఇంతవరకు బోనస్ చెల్లించకుండా రైతులకు మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకొని నీట మునిగిన పంటల నుంచి త్వరగా నీరు తగ్గేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, సిద్దయ్య, దుర్గా రెడ్డి, మోతే శ్రీనివాస్, మురళి, సంతోష్ గౌడ్, వంశీకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యతుకు బాటలు వేసిన నాయకుడు రాజీవ్‌గాంధీ



భిక్కనూరులో రాజీవ్‌గాంధీ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

భిక్కనూరు/దోమకొండ ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండల కేంద్రంతో పాటుగా మండలంలోని ఆయాగ్రామాల్లో మాజీప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని బుధవారం కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భిక్కనూరు మండలకేంద్రం లోని బస్టాండ్ సమీపంలో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి, ఆయా గ్రామాల్లో ఆయన చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, గ్రంథాల సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, విండో చైర్మన్ భూమయ్య, గ్రామపంచాతీ ఈవో మహేష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు దయాకర్‌రెడ్డి, సుదర్శన్, నర్సింహారెడ్డి, తుడుం జీవన్, బాగారెడ్డి, సాజిద్, బాబు, దుంపల మోహన్ రెడ్డి, ఎల్లం, రాంచంద్రం, స్వామి, సిద్దరాములు పాల్గొన్నారు.

● దూర దృష్టితో భవిష్యత్తుకు బాటలు వేసిన నాయకుడు రాజీవ్‌గాంధీ

దోమకొండ: తమ దూర దృష్టితో భవిష త్యత్తుకు బాటలు వేసిన న్యాకుడు దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. బుధవారం దోమకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ 81వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్గఆంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, మాజీ జడ్పీటీసీ తిరుమల గౌడ్, పట్టణ అధ్యక్షుడు సీతారామరాజు, జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, రామస్వామి, శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేపు పొలాల అమావాస్య

» బసవన్నల జోడు » వ్యవ'సాయం'లో తోడు » నేడు ఉప్పుల పండుగ



ఎద్దుల అలంకరణ (ఫైల్)

దిలావర్‌పూర్,ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): పవిత్ర శ్రావణ మాసంలో వచ్చే బహుళ అమావాస్య రోజున జరుపుకునే పొ లాల పండుగ రైతులకు ఎంతో పవిత్రమైనది. వ్యవసాయంలో రైతులకు వెన్నంటి ఉండే కోడె ద్దులను పూజించుకునే పండు గ. ఈ పండుగను రైతులు ఘనంగా జరుపుకొంటారు. ఈ రోజున వ్యవసాయంలో నిరంతరం సహాయపడే ఎద్దులను రైతులు శివుడి వాహనమైన నందీశ్వరుడిగా భావించి పూజిస్తారు.

ఉప్పుల పండుగ...

పొలాల అమావాస్యకు ముందు రోజు రైతులు ఉప్పుల పండుగ జరుపుకొంటారు. ఈ రోజు ఎద్దులను శుభ్రంగా కడుగుతారు. వ్యవసాయ పనుల నుంచి విశ్రాంతి ఇస్తారు. ఎద్దుల నాలుకపై ఉప్పు, నూనె రాస్తారు. ఇలా చేయడం వల్ల వాటి జీర్ణ వ్యవస్థ శుభ్రమవుతుందని రైతుల నమ్మకం.

రంగు రంగులతో అలంకరణ...

పండుగ రోజున ఎద్దులను శుభ్రంగా కడిగి, వాటి కొమ్ములకు రంగులు పూస్తారు. గంటలు, గజ్జెలు, రంగు రంగుల దుస్తువులతో అలంకరిస్తారు. అలంకరించిన ఎద్దులతో రైతులంతా ఊరేగింపుగా వెళ్లి గ్రామంలోని హనుమాన్ మందిరాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు.

చెరువు మట్టితో ఎద్దుల ప్రతిమల తయారీ...

పొలాలఅమావాస్య రోజున రైతులు ఉదయాన్నే చెరువులకు వెళ్లి మట్టిని తీసుకువస్తారు. మట్టితో ఎద్దుల ప్రతిమలను తయారు చేసి పీటలు వేసి ప్రతిమలను ఉంచి ప్రత్యేక పూజలు చేస్తారు. పిండి వంటలను నైవేద్యంగా పెడతారు. అనంతరం ఎద్దులకు పిండి వంటలను తినిపిస్తారు. ఈ పండుగ ద్వారా రైతులుతమకష్టాల్లోపాలుపంచుకుంటున్నఎద్దులకు కృతజ్ఞతలు తెలియజేస్తారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● మండల వైద్యాధికారి యేమిమా



భిక్కనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

భిక్కనూరు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండల ప్రజలు ప్రతిఒక్కరు తమ ఇంటి పరిరాలను పరివుభ్రంగాఉ ంచుకోవాలని మండల వైద్యాధికారిణీ యేమిమా అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ప్రాథమికి ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నుండి ప్రధాన వీధుల గుండా వైద్య సిబ్బంది, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యాధికారిణీ మాట్లాడుతూ 18వ శతాబ్దంలో మలేరియా వ్యాధి వ్యాప్తి చెందిన ప్రపంచాన్ని అతలాకుతలం చేసిందని, ఈ వ్యాధి ఎలా వ్యాపిస్తుందో తెలుసుకోవడానికి శాస్త్రవేత్తలు పరిశోధనలు చేయగా అనాఫిల్ అనే ఆడ దోమ కుట్టడంతో ఈ వ్యాధి సంక్రమిస్తుందని 1897 ఆగస్టు 20న రోనార్డ్ రాస్ అనే శాస్త్రవేత్త కనుగొన్నాడని తెలిపారు. ఈ దోమలు వ్యాపించడకుండా ప్రతిఒక్కరు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పరిసరాలను శుభ్రంగా ఎల్లప్పుడు ఉంచుకోవాలన్నారు. ఈ మేరకు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆరోగ్య కార్యకర్తలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

● 108 అంబులెన్స్ తనిఖీ

భిక్కనూరుప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని 108 వాహనాన్ని మండల వైద్యాదికారిణీ యేమిమా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లోని పరికరాలు, సిబ్బంది రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 108 సిబ్బంది అంబులెన్స్‌ను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటుగా ప్రజలకు మెరుగైనా సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, 108 సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

డిచ్‌పల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి):డిచ్‌పల్లి మండలం యానంపల్లిలో బుధవారం ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ క్రిస్టినా, ఎంఎల్‌హెచ్‌పీ మాలెహ సుల్తానాలు హాజరై వైద్య పరీక్షలు జరిపారు. జ్వరాలు వచ్చిన వారికి రక్త పరీక్షలు చేశారు. సీజనల్ వ్యధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈగలు, దోమల వల్ల కలిగే వ్యాధులపై ప్రజలకు వివరించారు. మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వంటి వ్యాధులను అరికట్టడానికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్, మలేరియా సబ్ యూనిట్ అధికారి రాజేందర్, ఆరోగ్య కార్యకర్తలు వెంకట్‌రెడ్డి, గంగుబాయి, ఆశాకార్యకర్తలు సంధ్య, మంజుల, నిరోష, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

డిచ్‌పల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి మండల కేంద్రంలోని రైతులకు ఆయిల్ పామ్ సాగుపై మరియు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపై మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ఉద్యాన అధికారి రోహిత్ బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును పలు రకాల సబ్సిడీలతో సాగును ప్రోత్సహిస్తుందని ఈ పంటలను ఒకసారి నాటితే 4 సంవత్సరాల తర్వాత నిరంతర ఆదాయాన్ని 30 సంవత్సరాల పాటు ఇస్తుందని అన్నారు. మొక్కలకు 90 శాతం రాయితీ కింద రైతు కేవలం ఒక ఎకరానికి 1000 చొప్పున జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి నిజామాబాద్ పేరిట డీడీ చెల్లిస్తే 50 మొక్కలు ప్రీయూనిక్ కంపెనీ అందిస్తుందని తెలిపారు. మధ్యలో అంతర పంటల సాగు చేసేందుకు ఎకరానికి 4200 చొప్పున రైతు ఖాతాలో సంవత్సరానికి ఒకసారి జమ చేయడం జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులకు చిన్న, సన్నకారు, ఐదు ఎకరాలలోపు ఉన్న వారికి 90 శాతం రాయితీ, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం రాయితీ, 5 ఎకరాల మీద సాగు చేసేవారు 80 శాతం రాయితీ కింద డ్రిప్ సౌకర్యం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మీప్రసన్న, పంచాయతీ సెక్రెటరీ వినయ్, ఖిల్లా రా మాలయ చైర్మన్ శాంతయ్య, వీడీసీ అధ్యక్షుడు కిషన్, సొసైటీ డైరెక్టర్ నర్సయ్య, రైతులు నర్సారెడ్డి, రాజిరెడ్డి, ప్రీయూనిక్ కంపెనీ క్లస్టర్ ప్రతినిధి భూమేష్, పాల్గొన్నారు.

లోలెవల్ బ్రిడ్జిలను పరిశీలించిన అధికారులు

నిజాంసాగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నాగమడుగు మర్పల్లి లో లెవెల్ వంతెనలు ఎంపీడీవో పంచా యతీ కార్యదర్శి బుధవారం పరిశీలించారు. లో లెవెల్ వంతెన వద్ద ప్రజలు ఎవరు వెళ్లకూడదని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసిన లబ్ధిదారులకు డబ్బులు ఇప్పించాలని పంచాయతీ కార్యదర్శిలు ఆదేశించారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురికి కాలువల తో చెత్తాచెదారాన్ని తొలగించాలని ఆయన సూచించారు. ఎంపీడీవో గంగాధర్ పంచాయతీ కార్యదర్శి తుకారం తదితరులు ఉన్నారు.



రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

సుభాష్‌నగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వినాయక్‌నగర్‌లోగల రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ అధ్యక్షుడు యాదగిరి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్‌గౌడ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుబొబ్బిలి రామకృష్ణ, మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉషా, ఎస్సీసెల్ నగర అధ్యక్షుడు వినయ్, అవిన్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు సుభాష్ జాదవ్, లవంగ ప్రమోద్, రాజేంద్రప్రసాద్, బంటు బలరాం, అపర్ణ, ఆదె ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఐటీని తీసుకొచ్చిన నేత రాజీవ్‌గాంధీ

సిరికొండ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలోకి ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ)ని తీసుకొచ్చిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాకారం రవి అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సిరికొండ, చీమన్‌పల్లి గ్రామాల్లో రాజీవ్ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గొల్ల ఎర్రన్న, కిసాన్‌ఖేత్ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి శోభన్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు జీవన్‌నాయక్ పాల్గొన్నారు.

100 డయల్‌ను దుర్వినియోగం చేస్తే కేసులు తప్పవు : ఎస్సై

ధర్పల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): 100 డయల్‌ను దుర్వినియోగం చేస్తే కేసులు తప్పవని ఎస్సై కళ్యాణి హెచ్చరించారు. బుధవారం ఆమె పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ మద్యం మత్తులో, పోకిరీలు 100 డయల్‌ను దుర్వినియోగపరుస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. మద్యం మత్తులో కమలాపూర్‌కు చెందిన పటాన్ సద్దాం అనే వ్యక్తి 100కు ఫోన్ చేసి విధులను ఆటంకపరిచాడు. దీంతో అతనిపై కేసు నమోదు చేశామన్నారు. సెకండ్ క్లాస్ జడ్జి నిందితునికి రెండు రోజుల జైలు శిక్ష విధించారని ఆమె చెప్పారు. రాబోయే వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకునేందుకు మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు. ఇప్పటికే మండలంలోని అన్ని గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించామన్నారు. డీజేలు పూర్తిగా నిషేధించామని తెలిపారు. పోలీసులు, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్ అధికారులతో ప్రత్యేకంగా బుధవారం సమావేశం నిర్వహించామని అన్ని శాఖల సమన్వయంతో పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆమె సూచించారు.

మూఢ విశ్వాసాలను వీడండి: జేవీవీ



మాట్లాడుతున్న జేవీవీ ప్రతినిధి నర్ర వెంకటేశ్వరరావు

సుభాష్‌నగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): శాస్త్ర సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నా అంధ విశ్వాసాలతో మూఢ నమ్మకాలను నమ్ముతూ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు నర్ర రామారావు అన్నారు. నగరంలోని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చంద్రశేఖర్ కాలనీలోని జెడ్పీ హెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మూఢ విశ్వాసాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్ర రామారావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారుడు సిర్పలింగం ఆలపించిన పాటలు విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో నాగన్న, కోయేడి నర్సింలు పాల్గొన్నారు.

సేవా రంగంలో రోటరీక్లబ్ ఆఫ్ జెమ్స్

సుభాష్‌నగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా సేవా రంగంలో రోటరీక్లబ్ ఆఫ్ జెమ్స్ సంస్థ ముందుందని డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ ఎం.వీ.రాంప్రసాద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రముఖ హోటల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1905 నుంచి అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. డ్రోన్‌ల ద్వారా సీడ్‌బాల్స్‌ను వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ ఆఫ్ జెమ్స్ అధ్యక్షులు పాకాల నర్సింహారావు, కార్యదర్శి గంజి రమేష్, అసిస్టెంట్ గవర్నర్ జైపాల్‌రెడ్డి, ఫ్యూచర్ అధ్యక్షుడు పడాల సత్తయ్య, రోటరీక్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు శ్యామ్ అగర్వాల్, కార్యదర్శి గోవింద్ జవహర్, వంజరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

సుభాష్‌నగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 30, 31 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి విద్య, వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల గోడప్రతులను ఆవిష్కరించారు. ఆగస్టు 30, 31న మంచిర్యాల జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి తరగతులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ తరగతులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మురుగునీటి శుద్ధి కేంద్రంపై విద్యార్థులకు అవగాహన

సుభాష్‌నగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న మురుగునీటి శుద్ధి కేంద్రంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నగరంలోని విజ్ఞాన్ హైస్కూల్ పాఠశాల విద్యార్థులకు బుధవారం మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ రవిబాబు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మురుగునీటి శుద్ధి కేంద్రం పనివిధానంపై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి విద్యార్థులకు తెలిపారు. మున్సిపల్ సేకరణ వాహనాలకు చెత్తను అప్పగిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవిబాబు, సర్కిల్-1 ఎస్సై ప్రశాంత్, సిబ్బంది శివరంజని, స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెటింగ్ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ చెల్లించాలి

సుభాష్‌నగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని మార్కెటింగ్ శాఖలో పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగులకు ఇప్పటి వరకు పెన్షన్లు జమ కాలేదని వెంటనే పెన్షన్లు చెల్లించాలని మార్కెటింగ్ కమిటీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బన్సీలాల్, రాజేందర్‌లు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మార్కెటింగ్ కమిటీకి సంబంధించిన డబ్బు కోట్లాది రూపాయలు ప్రభుత్వం వద్ద ఉన్న రిటైర్డ్ ఉద్యోగులకు నెలనెల పెన్షన్ చెల్లించేందుకు ప్రభుత్వం ముందుకు రావాడం లేదని అన్నారు.

'మత్తు'పై ఉక్కుపాదం

- మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై గట్టి నిఘా
- మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, చిత్రంలో సీపీ

సుభాష్‌నగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా ఉంచామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, ఇకముందు అవలంబించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్, సీపీ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, ఆల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసుల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. అవసరమైతే మాదకద్రవ్యాల విక్రేతలు, రవాణ చేసే వారిపై పీడీ యాక్టును ప్రయోగించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. డ్రగ్ అఫెండర్స్ ప్రొఫైలింగ్ ఎనాలిసిస్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (డోపమ్) పోర్టల్ ద్వారా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను రవాణా చేసే వారిని, వాటిని విక్రయిస్తున్న వారిని, వాటిని వినియోగిస్తున్న వారిని పక్కాగా గుర్తిస్తూ గట్టి నిఘా కొనసాగిస్తున్నామని పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య స్పష్టం చేశారు. ఈ పోర్టల్ సహాయంతో ఇప్పటికే పలువురిని అరెస్టు చేశామని, ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మారెడ్డి, డీఈఓ అశోక్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సుధాకర్, ప్రాంతీయ రవాణా శాఖ కమిషనర్ దుర్గా ప్రమీల, డీటీఓ ఉమా మహేశ్వరరావు, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ గాడిన పడేనా..?

(5వ పేజీ తరువాయి)

లేకపోయినప్పటికీ పై స్థాయి సిబ్బందికి ఇప్పటికీ ఎలాంటి మెమోలు ఇవ్వక పోవడంపై విమర్శలు వస్తున్నాయి. ట్రాఫిక్ విభాగానికి రెగ్యులర్ ఏసీపీ లేకపోగా ప్రస్తుతం జాన్కంపేట్ శిక్షణ కేంద్రం ఏసీపీ మస్తాన్ అలీ అదనపు బాధ్యతలు చూస్తున్నారు. ట్రాఫిక్ సీఐతో పాటు ఎస్సైలు, కానిస్టేబుళ్లపై నగరంలో షాపింగ్ మాల్స్, ఇతరత్ర దుకాణాల నుంచి మామూళ్ల వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన బారికేడ్‌లు పజిల్ గేమ్‌ను తలపిస్తున్నాయి. వర్షంలో సైతం ఫైన్‌లు వేయడం ట్రాఫిక్ పోలీసుల తీరుపై విమర్శలు వస్తున్నాయి.

విభాగంపై అనేక ఆరోపణలు..

జిల్లా పోలీస్ శాఖలో టాస్క్‌ఫోర్స్ విభాగంపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. గతంలో పనిచేసిన ఏసీపీ స్థాయి నుంచి కానిస్టేబుల్ స్థాయి వరకు టాస్క్‌ఫోర్స్ విభాగంలో పనిచేసిన ప్రతి ఒక్కరిపై ఆరోపణలు ఉన్నాయి. గతంలో కల్మేశ్వర్ టాస్క్‌ఫోర్స్‌లో ఏళ్ల తరబడి తిష్టవేసిన ఓ కానిస్టేబుల్‌ను సీసీఎస్‌కు బదిలీ చేయగా సీపీ సాయిచైతన్య వచ్చిన తర్వాత మళ్లీ అదే కానిస్టేబుల్ సీసీఎస్ నుంచి టాస్క్‌ఫోర్స్‌కు డిప్యూటేషన్‌పై రావడంతో మళ్లీ టాస్క్‌ఫోర్స్ విభాగంపై అనేక ఆరోపణలకు కారణంగా తెలుస్తోంది. ఇటీవల డిచ్‌పల్లి మండలం లింగసముద్రంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఫేమస్ అయిన పేకాట స్థావరంపై స్థానిక పోలీసులు దాడి చేయగా పేకాట రాయుళ్ల అవాక్కైనట్లు తెలుస్తోంది. ఎప్పుడూ టాస్క్‌ఫోర్స్ విభాగం వారే దాడులు చేసే అవకాశం ఉండగా స్థానిక పోలీసులు దాడి చేయడం, టాస్క్‌ఫోర్స్ విభాగంలో కొంత మందికి నెలనెల ఈ పేకాట స్థావరం నుంచి డబ్బులు అందుతుండటంతో దాడులు జరగవనే ధీమాలో ఉన్నారు. నాగారం శివారులో వ్యభిచార గృహంపై ఇటీవల టాస్క్‌ఫోర్స్, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేయడం చర్చనీయాంశమైంది. స్థానిక పోలీసులకు నెలనెల మామూళ్లు ఇస్తుండగా టాస్క్‌ఫోర్స్ విభాగానికి కూడా నెల నెలా ఆ వ్యభిచార గృహం నుంచి మామూళ్లు ఇస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. కానీ సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ విభాగాలు సంయుక్తంగా దాడి చేయడంతో తప్పని పరిస్థితుల్లో కేసులు నమోదు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. టాస్క్‌ఫోర్స్ విభాగంలో ఏళ్లుగా తిష్టవేసిన కానిస్టేబుల్‌కు జిల్లాలోని పది ప్రముఖమైన పత్తాలాట కేంద్రాల నుంచి మామూళ్లు అందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

జిల్లాలోనూ నకిలీలపై ఆరా

- జిల్లాలో రెగ్యులర్ అయిన 130 కాంట్రాక్టు లెక్చరర్లు
- వారి సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

నిజామాబాద్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రెండు సంవత్సరాల క్రితం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్టు లెక్చరర్లుగా పనిచేస్తున్న 130 మందిని అప్పటి ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసింది. రాత్రికి రాత్రే జీవోలు ఇచ్చి ఆగమేఘాల మీద వారి సర్టిఫికెట్లను పరిశీలించకుండానే వారిని క్రమబద్ధీకరణ చేయడంతో ఇప్పుడు ఇతర జిల్లాలలో నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నకిలీ సర్టిఫికెట్లను పెట్టి కొంత మంది కాంట్రాక్టు లెక్చరర్లు రెగ్యులర్ అయినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో జిల్లాలో కూడా నకిలీ సర్టిఫికెట్లను పెట్టి ఎవరైనా కాంట్రాక్టు లెక్చరర్లు రెగ్యూలర్ అయ్యారా అనే విషయంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ఇప్పటికీ ఆగమేగాలపై అప్పుడు రెగ్యులర్ చేయగా ఇప్పటికి కేసు సుప్రీం కోర్టులో నడుస్తుంది. అప్పుడు పోలీసు విచారణలో చేయకుండానే రెగ్యులర్ చేయగా ఇంటర్‌బోర్డు వారికి రెండవ ఇంక్రిమెంట్ ఆపినట్లు తెలుస్తోంది. ఇతర జిల్లాలలో నకిలీ సర్టిఫికెట్లు పెట్టి రెగ్యులర్ అయినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో కాంట్రాక్టు లెక్చరర్లుగా ఉండి రెగ్యులర్ అయిన వారి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన తెలంగాణలో అనుమతి లేని యూనివర్సిటీల సర్టిఫికెట్లను పెట్టినట్లు అధికారులు గుర్తిస్తున్నారు. ఇప్పటికే ప్రిన్సిపాల్ లాగిన్ ద్వారా డీఐఈవో లాగిన్‌కు లెక్చరర్ల సర్టిఫికెట్లను సమర్పించారు. అందులో తప్పు ఒప్పులను బట్టి డీఐఈవో పరిశీలించి ఆర్‌జెడి లాగిన్‌కు పంపనున్నారు. జిల్లాలో 130 మంది కాంట్రాక్టు లెక్చరర్లు అప్పుడు కేవలం 30 నుంచి 40వేల వేతనం పొందేవారు. రెగ్యూలర్ అయినప్పటి నుంచి 70 నుంచి 80వేల మధ్య వేతనం పొందుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికీ పూర్తిస్థాయిలో ఇంకా లెక్చరర్ల సర్టిఫికెట్లు డీఐఈవో లాగిన్‌లోకి రానట్లు సమాచారం. పూర్తి సర్టిఫికెట్లు వచ్చిన తర్వాత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ జరిపే అవకాశాలు ఉన్నాయి. ఇతర జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలోనే కొంత మంది నకిలీలు బయటపడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలవాలి

- పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్లాలి
- ఎలాంటి సమస్యలు ఉన్నా సమష్టిగా పరిష్కరించుకుందాం
- పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్



గాంధీ భవన్‌లో ఆర్మూర్ కాంగ్రెస్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మహేష్‌కుమార్ గౌడ్

ఆర్మూర్, ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ జిల్లా పరిషత్ అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా పకడ్బందీగా ప్రణాళికతో ముందుకు పోవాలన్నారు. ఆర్మూర్ నియోజక వర్గాన్ని నా సొంత నియోజకవర్గంగా చూసుకుంటానని కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి సమస్యలు వచ్చిన కలిసికట్టుగా పనిచేసుకొని పరిష్కరించుకుందామన్నారు. సమస్యలు ఉంటే ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువెళ్తే తాను వినయ్‌రెడ్డి వెంట ఉండి పనిచేసి పడతానని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఆర్మూర్ నియోజకవర్గ నాయకులు భరోసా ఇచ్చారు. అంతకు ముందు గాంధీ భవన్‌లో జరిగిన రాజీవ్‌గాంధీ జయంతి వేడుకల్లో ఆర్మూర్ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్యం టెండర్లకు వేళాయే..

(5వ పేజీ తరువాయి)

రూ.75కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల సంవత్సరం కావడంతో దరఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. సుమారు గత టెండర్ల కన్న రెట్టింపు దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈసారి అధికారులు 5వేలకు పైగా దరఖాస్తులు లక్ష్యంగా పెట్టుకున్నారు. గత సంవత్సరం రాత్రి ఒక్కరోజే 1700లకు పైగా దరఖాస్తులు నమోదు అయ్యాయి. ఎక్సైజ్ ఉన్నతాధికారులు వారం రోజుల్లో టెండరు ప్రక్రియ మొదలవుతుందని సూచన ప్రాయంగా తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

సుభాష్‌నగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో లెక్చరర్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి కృష్ణవేణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాల్కొండ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ మహిళ పోస్టు ఖాళీగా ఉందని తెలిపారు. అభ్యర్థులు ఎంఏ బీఈడీ అర్హత కలిగి 3 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. ఆర్మూర్ జూనియర్ కళాశాలలో గణితం బోధించేందుకు అభ్యర్థులు కావాలని తెలిపారు. ఎంఎస్‌సీ బీఈడీ విద్యార్హత కలిగి 3 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. నిజామాబాద్‌లోని బ్రహ్మపురి హిల్స్‌లోని బాలికల కళాశాలలో వొకేషనల్‌లో బోధించేందుకు మహిళ అభ్యర్థులు అవసరం ఉందని తెలిపారు. కోటగిరిలో టీజీటీ సామాన్యశాస్త్రం బోధించేందుకు ఎంఎస్‌సీ బీఈడీ విద్యార్హత కలిగి 2 ఏళ్ల అనుభవం కలిగి ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు రీజినల్ లెవల్ కోఆర్డినేటర్ నాగారం నందు ఈనెల 23న సాయంత్రం 5గంటలలోపు దరఖాస్తులను సమర్పించాలన్నారు. వివరాలకు 9849419469, 9290909078 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఎస్సారెస్పీ 16 వరద గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

- ప్రాజెక్టులోకి లక్షా 50వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- ప్రాజెక్టు నుంచి 81 వేల క్యూసెక్కుల నీటి విడుదల

మెండోర, ఆగస్టు 120 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 16 వరద గేట్లను ఎత్తి గోదావరిలోకి 52 వేల 850 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులోకి లక్షా 50 వేల క్యూసెక్కుల వరద చేరగా, ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా ప్రాజెక్టు ప్రధాన కాలువల ద్వారా 81 వేల 867 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఉదయం ప్రాజెక్టు 40 వరద గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేశారు. మధ్యాహ్నం ప్రాజెక్టులోకి వరద ఉధృతి కాస్త తగ్గడంతో 16 వరద గేట్ల ద్వారా గోదావరిలోకి 52 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి వరద భారీగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రాజెక్టు నీటిని గేట్ల ద్వారా విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ఉన్న ప్రాతాల వరద ముంపుకు గురి కాకుండా ముందు జాగ్రత్తగా ప్రాజెక్టు అధికారులు నీటిని వరద గేట్ల ద్వారా విడుదల చేస్తున్నారు. వరద కాలువ ద్వారా 20 వేల క్యూసెక్కులు, కాకతీయ కాలువకు 5వేల క్యూసెక్కుల, ఎస్కేప్ గేట్ల ద్వారా గోదావరిలోకి 3000 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువకు 150 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ఆవిరి రూపంలో 636 క్యూసెక్కుల నీరు ఆవిరి అవుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091.00 అడుగులు 80. 5 టీఎంసీలు కాగా బుధవారం సాయంత్రానికి 1088.00 అడుగులు 70 టీఎంసీల నీటి నిల్వ ఉందని ఎస్ఈ తెలిపారు.

ఉత్సవ కమిటీలు.. జర జాగ్రత్త

(5వ పేజీ తరువాయి)

మండపాల నిర్మాణంలో జాగ్రత్త చర్యలివే..

- ✓ మండపాల నిర్మాణాన్ని విశాల ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాలి
- ✓ తడికెలు, గుడ్డలకు బదులుగా అస్‌బెస్టాస్ రేకులతో ఏర్పాటు చేసుకోవడం ప్రయోజనకరం.
- ✓ రద్దీ అధికంగా ఉండే మండపాల వద్ద కాలనీవాసులు, భక్తులు దర్శించుకొని వెళ్లేలా విశాలంగా బారులు ఉండాలి
- ✓ విద్యుత్ అవసరాల కోసం వినియోగించే పరికరాలు, తీగలు ఇతరత్రా వస్తువులన్నీ ఐఎస్‌ఐ మార్కు కలిగిన వాటినే వినియోగించాలి.
- ✓ దర్శనానికి వచ్చే భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేయాలి

విగ్రహాల తరలింపులో తస్మాత్ జాగ్రత్త..

- ✓ వినాయక విగ్రహాల తరలింపు మార్గాల్లో విద్యుత్ తీగలను పరిశీలిస్తూ ముందుకు వెళ్లాలి
- ✓ విగ్రహం బరువు అధికంగా ఉంటే క్రేన్ సహాయంతో కిందికి దించాలి
- ✓ విగ్రహాలను తీసుకవచ్చే సమయంతో పాటు నిమజ్జనానికి తరలించే సమయంలో బాలలు వెంట ఉండకుండా చూసుకోవాలి
- ✓ మండపాల సమీపంలో టపాసులను పేల్చడం చేయరాదు. పెట్రోల్, కిరోసిన్, గ్యాస్ సిలెండర్లను మండపాల వద్ద ఉంచరాదు.
- ✓ మండపాల వద్ద సరిపడా ఇసుక, నీరు, అగ్ని నిరోధక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలి
- ✓ మండపాల నిర్వాహకులు అత్యవసర సేవల నిమిత్తం 100, 101, 108 నెంబర్లను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలి.
- ✓ పోలీసు, అగ్నిమాపక, విద్యుత్, వైద్యాధికారి సెల్ నెంబర్లను ఉంచుకోవాలి

విద్యుత్ ప్రమాదాలు లేకుండా చూడాలి

● ఎన్పీడీసీఎల్ సర్కిల్ ఎస్ఈ రవీందర్

సుభాష్‌నగర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో విద్యుత్ ప్రమాదాలు లేకుండా చూడాలని ఎన్పీడీసీఎల్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్.రవీందర్ తెలిపారు. వినాయక విగ్రహాల తయారీ కేంద్రాలను సందర్శించి ప్రమాదకరంగా ఉన్న లైన్‌లను ఎత్తు పెంచాలన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ లైన్‌లకు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జన రూట్లలో అధికారులు తనిఖీలు చేపట్టాలని అన్నారు. స్తంభాలపై ఉన్న కేబుల్ వైర్లు, ఇంటర్నెట్ కేబుల్ వైర్లను కేబుల్ ఆపరేటర్లు తొలగించేలా చూడాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 1912 కు కాల్ చేసి సంప్రదించాలని తెలిపారు.

మండపాల వద్ద డీజేల నిషేధం

లౌడ్ స్పీకర్లకు రాత్రి 10 వరకే అనుమతి : బోధన్ ఏసీపీ శ్రీనివాస్

రుద్రూర్/ సిరికొండ/ కోటగిరి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): రానున్న పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. రుద్రూరు మండల కేంద్రంలోని శశిరేఖ గార్డెన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీజే సౌండ్‌లను పెట్టవద్దని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రి పదిగంటలకు లౌడ్ స్పీకర్లను బంద్ చేయాలని ఆయన నిర్వాహకులను కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ తారాబాయి, రుద్రూర్ సీఐ కృష్ణ, ఎస్ సాయన్న, నాయకులు ఇందూరి చంద్రశేఖర్, పత్తి రాము, అక్కపల్లి నాగేందర్, తోట సంగయ్య, ప్రశాంత్ గౌడ్, కార్తీక్ ఉన్నారు. గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రుద్రూరు సీఐ కృష్ణ సూచించారు. పోతంగల్ మండల కేంద్రంలో బుధవారం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో ఎస్సై సునీల్ తదితరులున్నారు. వినాయక మండపాల వద్ద డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని సిరికొండ ఎస్సై జాడి రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల నుంచి డబ్బులను బలవంతంగా వసూలు చేయవద్దని, ఈవ్‌టీజింగ్ జరుగకుండా చూడాలని ఆయన కోరారు.

సినిమా గైడ్

దేవి : మహావతార నరసింహా (3డి తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : కూలీ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : వార్-2 (హిందీ) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్ : వార్-2 (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1 : వార్-2 (తెలుగు) (10.05)
: కూలీ (1.00, 4.10, 7.20, 10.30)
స్క్రీన్-2 : మహావతార్ నరసింహా (10.30)
: వార్-2 (తెలుగు) (1.05, 4.20, 7.35, 10.40)
స్క్రీన్-3 : కూలీ (10.30)
: మహావతార్ నరసింహా (1.40, 4.30, 7.30, 10.30)

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)

స్క్రీన్-1 : కూలీ (11.00, 2.35, 6.10, 9.45)
స్క్రీన్-2 : కూలీ (10.10, 4.35, 11.00)
: మహావతార నరసింహా (1.45, 8.10)
స్క్రీన్-3 : వార్-2 (హిందీ) (11.15, 3.00, 6.40, 10.15)
స్క్రీన్-4 : వార్-2 (తెలుగు) (11.00, 2.45, 6.30, 10.10)



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.100,900	రూ.93,100	రూ.1750

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.160	రూ.200	రూ. 220
వెన్‌కాబ్(కిలో)	రూ.165	రూ.205	రూ. 225

